ప్రజల మాట
ప్రగతి బాట

# జహీరాబాద్
నియోజకవర్గం



జహీరాబాద్‌లోని బసవనగర్ కాలనీలో ప్రచారంలో చేసేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు





కోహీర్ : వెంకటాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- కాంగ్రెస్, బీజేపీని నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్‌తోనే జహీరాబాద్ పట్టణాభివృద్ధి
- కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించండి.
- బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- ఊరూరా గులాబీ శ్రేణుల ప్రచారం



జహీరాబాద్‌లోని బసవనగర్ కాలనీలో కుట్టు మిషన్‌పై బట్టలు కుడుతున్న మాణిక్‌రావు

జహీరాబాద్/ కోహీర్/ న్యాల్‌కల్, నవంబర్ 24 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. గడపగడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ఎన్నికలో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ పట్టణంలోని బసవనగర్ కాలనీలో శుక్రవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పిన మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ఏర్పాటు చేశారని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తారని తెలిపారు. కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికీ రూ. 5 లక్షల బీమా, కేసీఆర్ ఆరోగ్యరక్షలో భాగంగా రూ.15 లక్షల ఆర్థికసాయం చేస్తామన్నారు. అన్నపూర్ణలో తెల్ల రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం, సౌభాగ్యలక్ష్మిలో ప్రతి మహిళకు రూ.3వేల ఆర్థిక సాయం చేస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.400 ఇస్తామని, రైతుబంధు ఎకరానికి రూ. 16 వేలు ఇస్తున్నట్లు వివరించారు. అసైన్డ్ భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింహులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌నాయక్, నయీం తదితరులు పాల్గొన్నారు.

**పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి**

ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ తెలిపారు. బాగారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు బండి మోహన్, రాకేశ్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం**

కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్, కోహీర్ గ్రామాల్లో మాణిక్‌రావుకు మద్దతుగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ మాణయ్యగౌడ్, సుభాశ్‌రెడ్డి, రత్నం, రాజు, అంజయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

**మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి**

న్యాల్‌కల్ మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. తండాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో పోటీచేస్తున్న మాణిక్‌రావును ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, బాలకృష్ణ, కృష్ణ, అల్లావోద్దీన్, జగన్నాథ్, సంగప్ప, ఆశోక్, తుక్కాప్ప, వజీద్, పట్లూరు రాజు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : గుంజోట్టి తండాలో మాణిక్‌రావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు



జహీరాబాద్‌లోని బాగారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



న్యాల్‌కల్ : గుంజోట్టిలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ దేశెట్టి పాటిల్



జహీరాబాద్‌లోని బాగారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- అవకాశం ఇస్తే.. సేవకుడిలా పనిచేస్తా..!
- జహీరాబాద్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- న్యాల్‌కల్ మండలంలో ఎన్నికల ప్రచారం



శంశోల్లాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

న్యాల్‌కల్, నవంబర్ 24 : ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. న్యాల్‌కల్ మండలంలోని శంశోల్లాపూర్, వడ్డి, మిర్జాపూర్(బీ) గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు డప్పుచప్పుళ్లు, మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ప్రచార సభలో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలే గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానని వెల్లడించారు. పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, వైస్‌ఎంపీపీ గౌసుద్దీన్, నాయకులు భాస్కర్, నర్సప్ప, ఈశ్వర్, అదిల్‌పటేల్, వినోద్‌కుమార్, ఇమ్రాన్, రవికుమార్, కంటెప్ప, మరుతప్ప, సంగమేశ్వర్, మహబూబ్‌అలీ, సర్పంచ్‌లు అబేదాబేగం, మీనాక్షి పాల్గొన్నారు.

నేటినుంచి రేజింతల్‌లో అఖండ

## హరినామ సప్తాహ మహోత్సవం

న్యాల్‌కల్, నవంబర్ 24 : మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో శనివారం నుంచి కార్తీక పౌర్ణమి సందర్భంగా అఖండ హరినామ సప్తాహ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఆలయంలో అఖండ హరినామ సప్తాహ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అంబదాస్ మహారాజ్, రాజేంద్రమహారాజ్ ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తాహ ప్రారంభించన్నట్లు తెలిపారు. వారం రోజులు ఆలయంలో ప్రతిరోజూ సప్తహా హరికీర్తనలు, శివలామృత పారాయణాన్ని చేపట్టనున్నటు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఓటు హక్కుపై అవగాహన

ఝరాసంగం, నవంబర్ 24 : ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ సంజీవ్‌రావు సూచించారు. శుక్రవారం బిడేకన్య గ్రామంలో కళాకరులు సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంతో సమానమన్నారు. ఓటుతోనే సమాజంలో మార్పు వస్తుందని తెలిపారు. ఈ నెల 30న ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటే వేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు నవీన్, గౌని శంకర్, పటేల్ సంధ్య ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

- టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్



జహీరాబాద్‌లో మాట్లాడుతున్న టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్

జహీరాబాద్, నవంబర్ 24 : గిరిజనుల దేవుడు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని తోసివేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ఓటుతో బుద్ధిచెప్పాలని ప్రజలకు టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం జహీరాబాద్ లోని అతిథి హోటల్‌లో ఆయన మాట్లాడారు. నారాయణఖేడ్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు హాజరైన రేవంత్‌రెడ్డికి గిరిజనులు సేవాలాల్ చిత్రపటం అందజేసి, సన్మానించడానికి వెళ్తే, చిత్రపటాన్ని తోసివేశారని ఆరోపించారు. సేవాలాల్‌ను అవమానించిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ప్రతి గిరిజనుడు కాంగ్రెస్‌ని ఓడించి, బదులు చెప్పాలన్నారు. గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలన్నారు. సమావేశంలో నాయకులు గోపాల్, హీర్‌రాథోడ్, సంజీవ్‌కుమార్, నరేశ్‌చౌహాన్, సికిందర్ రాథోడ్, రత్నాసింగ్, పాండు, ప్రేమ్‌రాథోడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో 'ఆశీర్వాద సభ' ఉత్సాహం

- సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు




జహీరాబాద్‌లో మాట్లాడుతున్న మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్, నవంబర్ 24 : జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, వివిధశాఖల అధికారులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం జహీరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరైన ప్రసగించారన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తామన్నానని హామీ ఇచ్చారన్నారు. సభకువచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్ తదితరులు ఉన్నారు.